RNI-TELTEL/2017/72695

15 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :161

వెల:3 రూ/-


www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబైన హైదరాబాద్


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలోని సెక్రటేరియట్, అసెంబ్లీ, చార్మినార్ మూడు రంగుల విద్యుత్ కాంతులతో వెలుగులు విరజిమ్ముతున్నాయి. దీంతో భారీగా సందర్శకులు అక్కడకు చేరుకొని ఫొటోలు తీసుకొని సోషల్ మీడియాలో పోస్టు చేసుకుంటున్నారు. ముఖ్యంగా సెక్రటేరియట్‌ను ముస్తాబు చేసిన తీరుకు ఫిదా అవుతున్నారు. రేపు ఉదయం గోల్కొండ గోటలో ముఖ్యమంత్రి కేసీఆర్, రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళిసై ఆయా పార్టీ కార్యాలయాల్లో పార్టీ ప్రెసిడెంట్లు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. హైదరాబాద్ (శుభ తెలంగాణ):



# ఇంట గెలుద్దాం..!

## అటకెక్కిన జాతీయ రాజకీయాలు

- తెలంగాణ ఎన్నికలపైనే బీఆర్ఎస్ శ్రద్ధ
- కేసీఆరే హ్యాట్రిక్ సీఎం అంటున్న కేటీఆర్
- మళ్లీ సెంటిమెంట్ రాజేస్తున్న హరీశ్?, కేటీఆర్
- బీఆర్ఎస్ గా మారినా జాతీయస్థాయిలో నో యాక్టివిటీస్
- కేవలం మహారాష్ట్రలో మాత్రమే మీటింగ్స్



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు అధికార పార్టీని ఇజ్జత్ కా సవాల్ గా తీసుకుంటోంది. నాలుగు నెలల్లో జరబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంపైనే ప్రధానంగా దృష్టి సారించింది. 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అనే నినాదంతో జాతీయ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్టు ప్రకటించిన కేసీఆర్ కేవలం తెలంగాణ దాటి మహారాష్ట్రలో మాత్రమే యాక్టివిటీస్ చేస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ లో చేరిన ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. తన కుమారుడు శిశిర్ తో కలిసి కాం గ్రెస్ చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటు న్నట్టు తెలుస్తోంది. ఏపీలో బీఆర్ఎస్ శాఖను ఏర్పాటు చేసి తోట చంద్రశేఖర్ ను అధ్యక్షుడిగా నియమించినప్పటికీ ఆ రాష్ట్రంలోకి ఇంత వరకు కేసీఆర్ ఎంట్రీ ఇవ్వలేదు. అక్కడ పార్టీ కార్యకలాపాలు కూడా ప్రారంభం కాలేదు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ సీఎం కుమారస్వామితో అంటకాగిన కేసీఆర్.. అక్కడ పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టలేదు. అలా అని కుమారస్వామికి మద్దతుగా ప్రచారం కూడా చేయలేదు. అయితే తెలంగాణ లేదంటే మహారాష్ట్ర అన్నట్టుం గా సాగుతున్నాయి గులాబీ పార్టీ పాలిటిక్స్.

### భావి ప్రధాని ఎవరు..?

భావి ప్రధాని కేసీఆర్.. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్.. తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది.. వంటి నినా దాలతో పార్టీని దేశవ్యాప్తం చేయాలని భావించిన కేసీఆర్ తెలంగాణ, మహారాష్ట్రకే ఎందుకు పరిమితమ య్యారన్న చర్చ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. టీఆర్ఎస్.. బీఆర్ఎస్ గా రూపాంతరం చెందిన

వివరాలు 2లో..

## చంద్రబాబు వద్ద కిరాయికి పనిచేస్తున్న కూలీ పవన్

- సామాజికవర్గం ఓట్లను పొట్లం కట్టి బాబుకు అమ్మేయడమే పవన్ స్కీం
- దమ్ముంటే బాబు కోసమే పనిచేస్తున్నానని షంషేర్‌గా చెప్పు
- 2014-19 మధ్య మీ పాలనను మళ్లీ తెస్తామని ధైర్యంగా చెప్పగలరా..?
- పార్లమెంటుకు ఒక సీటు పోటీ చేసి సీఎం అవుతావా..?
- నిలకడలేని పవన్ కు రాజకీయాలెందుకు..?
- మీ పార్టీ వాళ్లు చేసిన అరాచకాలకు కూడా మీరే బాధ్యులా..?
- వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నాని



హైదరాబాద్(శుభ తెలంగాణ): తాడిచెట్టు ఎందు కెక్కావ్ అంటే దూడ గడ్డికోసం అన్నట్టుగా పవన్ కల్యాణ్ మాటలు ఉన్నాయని, చంద్రబా బు కోసమే పనిచేస్తానని దమ్ముంటే షమ్‌షేర్‌గా చెప్పొచ్చు కదా అని పవన్‌ను వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు. వారాహి యాత్ర పేరుతో నోటికొచ్చినట్లు ఏదో ఒకటి మాట్లాడటం, ప్రజలను రెచ్చగొ ట్టడం, సీఎం వైయస్ జగన్ మీద బురదజల్లడం, చంద్రబాబుకు మేలు జరగాలని చూడటం

వివరాలు 2లో..

## విద్యాశాఖపై సీఎం వైయస్ జగన్ సమీక్ష



హైదరాబాద్(శుభ తెలంగాణ): ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన విద్యాశాఖపై సమీక్ష ప్రారంభమైంది. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె శ్యామలరావు, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఉన్నతవిద్యామండలి చైర్మన్ కె హేమచంద్రారెడ్డి, ఆర్థికశాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరబ్ గౌర్,

వివరాలు 2లో..

## పవన్ భవిష్యత్తుకే క్లారిటీ లేదు.. మీకేం భరోసా ఇస్తాడు..?


వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ సెటైర్లు




హైదరాబాద్(శుభ తెలంగాణ): తన భవిష్యత్తుకే క్లారిటీ లేని పవన్ కల్యాణ్.. తనకు జై కొట్టించుకునే పిల్లల భవిష్యత్తుకు ఏం భరోసా ఇస్తాడని వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. నెల్లూరులో ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు.

వివరాలు 2లో..

## ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆగస్టు 15, 2023 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుభాకాంక్షలు తెలిపారు. అనాడు స్వాతంత్ర్యం కోసం నిస్వార్థంగా పోరాడిన మహనీయుల ధైర్యాన్ని, వారి త్యాగాలను, పోరాట పటిమను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. 2023, ఆగస్టు 15కి ప్రత్యేకత ఉందని చెప్పారు. ఈ ఏడాది అమృత్ కాల్ మొదటి సంవత్సరాన్ని సూచిస్తుందన్నారు. ఈ మహత్తర ఉద్యమంలో మెరుగైన భారతదేశాన్ని నిర్మించడానికి

వివరాలు 2లో..

## పెండ్లి చేసుకుంటేనే బదిలీ చేస్తారా..? టీచర్లకే ఇదేం నిబంధన

పెండ్లి చేసుకుంటేనే బదిలీ చేస్తారా..?


టీచర్లకే ఇదేం నిబంధన

ఏ ప్రాతిపదికన ఈ వివక్ష

సర్కాను ప్రశ్నించిన హైకోర్ట్

విచారణ ఈ నెల 23కు వాయిదా

వివరాలు 2లో..



## వరంగల్‌లో టెన్షన్.. టెన్షన్... కాంగ్రెస్ నేతల అరెస్ట్



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడికి కాంగ్రెస్ నేతల యత్నం

మధ్యలోనే అడ్డుకున్న పోలీసులు

ఇరువర్గాల మధ్య తోపులాట

వివరాలు 2లో..

## రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారు

### దీని కోసమేనా కేసీఆర్ 80 వేల పుస్తకాలు చదివింది?

ఆస్తులు అమ్ముకుంటూ పోతే వ్యవస్థలు కుప్పకూలుతాయని విమర్శ

భవిష్యత్ తరాలకు ఉపయోగపడాల్సిన భూములను అమ్ముకుంటూ పోవడం సరికాదని వ్యాఖ్య



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మారుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మడం అంటే... అంగట్లో రాష్ట్రాన్ని అమ్మడమేనని చెప్పారు. సంపదను సృష్టించాలనే కానీ... ఆస్తులను అమ్ముకుంటూ పోతే వ్యవస్థలన్నీ కుప్పకూలుతాయని అన్నారు. వ్యవస్థల పతనానికి నాంది పలకడానికేనా కేసీఆర్ 80 వేల పుస్తకాలు చదివిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై భూములు పంచుకుంటున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం 10 ఎకరాల భూమిని కేసీఆర్ ప్రభుత్వం

వివరాలు 2లో..

## తెలంగాణ రైతులకు శుభవార్త... రూ.1 లక్ష లోపు రుణమాఫీ పూర్తి

స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రైతులను మురిపించిన ప్రభుత్వం

నేడు ఒక్కరోజే 10వేలకు పైగా రైతుల రూ.6546 కోట్ల రుణాల మాఫీ

ఇప్పటివరకు మొత్తం రూ.7,753 కోట్ల రుణాల మాఫీ

వివరాలు 2లో..



# ఇంట గెలుద్దాం..!

- మొదటి పేజి తరువాయి
తర్వాత కోట్లాది రూపాయలు ప్రజాధనంతో నేషనల్ మీడియాలో, హిందీ, ఇంగ్లీషు, ఆయా రాష్ట్రాల ప్రాంతీయ పత్రికల్లో తెలంగాణలో జరిగిన అభివృద్ధిపై ప్రకటనలు ఇచ్చారు. రైతు చట్టాలపై జరిగిన ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన పొరుగు రాష్ట్రాల వారికీ తెలంగాణ సర్కారు తరపున ఆర్థికసాయం కూడా అందించారు.
ఇవన్నీ రాజకీయ ఎత్తుగడలో భాగమేనంటూ అప్పట్లో విమర్శలు వచ్చాయి. వీటిని గులాబీ టీం పెద్దగా పట్టించుకోలేదు. గత కొన్ని రోజులుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలు మీటింగ్స్ లో పాల్గొంటూ.. తెలంగాణలో మళ్లీ ఏర్పడబోయేది బీఆర్ఎస్ సర్కారేనని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని చెబుతున్నారు. అప్పట్లో దేశ ప్రధానిగా కేసీఆర్ కు అర్హత, అవకాశం ఉన్నాయని చెప్పిన కేటీఆర్.. ఇప్పుడు కేసీఆర్ ను రాష్ట్రానికే ఎందుకు పరిమితం చేస్తున్నారు..? కేసీఆర్ ఇక జాతీయ రాజకీయాల్లోకి వెళ్లరా..? ఇక్కడే ఉంటారా..? అనే విశ్లేషణ మరో వైపు సాగుతోంది. బీజేపీ, కాంగ్రెస్ లకు తామే ప్రత్యామ్నాయమని చెప్పిన కేసీఆర్.. మిగతా రాష్ట్రాలపై ఎందుకు దృష్టి సారించడం లేదు..? అన్నది చర్చనీయాంశమైమంది.

**తెరపైకి సెంటిమెంట్**
2018 ఎన్నికల్లో మాదిరిగా సెంటిమెంట్ రాజేసి ఈ సారి కూడా అధికారంలోకి వచ్చేందుకు బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. బీఆర్ఎస్ గా రూపాంతరం చెందిన కొత్తలో నాయకులు జై తెలంగాణ స్థానంలో జై భారత్ అనే కొత్తరాగాన్ని అందుకున్నారు. వినటానికి కొంత ఇబ్బందికరంగా అనిపించినా.. అనటానికి వాళ్లు ఇబ్బంది పడలేదు. ఇటీవల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్న మంత్రులు కేటీఆర్, హరీశ్? రావు మళ్లీ జై తెలంగాణ నినాదాన్ని తెరమీదకు తెచ్చారు.
రాష్ట్రం ఏర్పడి దాదాపు పదేండ్లు పూర్తవుతున్నా పాత పల్లవే అందుకుంటున్నారు. సమైక్యపాలనలో తెలంగాణ సర్వనాశనం అయ్యిందని పాత ముచ్చట్లనే వేదికలపై మాట్లాడుతున్నారు. ఆంధ్ర, తెలంగాణ సెంటిమెంట్ ను తెరమీదకు తీసుకొస్తున్నారు. నీళ్ల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. ఆంధ్రలో అభివృద్ధి జరగలేదని, తామే ఎంతో చేశామనీ పోల్చుతున్నారు. మంత్రి హరీశ్? రావు.. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలంగాణకు బద్ధ వ్యతిరేకి చంద్రబాబు శిష్యుడనే ప్రచారాన్ని ప్రారంభించారు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వం.. అని అసెంబ్లీ వేదికగా మాజీ సీఎం కిరణ్? కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీపైనా విమర్శలు చేస్తున్నారు.
కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను తిరిగి వాళ్లకే అప్పగిద్దామా..? అంటూ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారు. దేశం ఆచరించే పథకాలను రూపొందించిన సర్కారు ఎన్నికలనే సరికి సెంటిమెంట్ రాగం అందుకోవడం ఏంటి..? రాష్ట్రంలో కారు పరిస్థితి బాగాలేదా..? గండం గట్టేక్కేందుకు ఈ ట్రిక్స్ ప్లే చేస్తోందా..? అనేది హాట్ టాపిక్ గా మారింది.

# చంద్రబాబు వద్ద కిరాయికి పనిచేస్తున్న కూలీ పవన్

- మొదటి పేజి తరువాయి
పవన్‌కు బాగా అలవాటైపోయిందన్నారు. రాజకీయాల్లో ఇంతకన్నా దిగజారుడుతనం ఉంటుందా..? అని నిలదీశారు. మచిలీపట్నంలో పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే..2000లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే జై తెలంగాణ నినాదం మొదలయ్యింది. 2001లో టీఆర్ఎస్ ఆవిర్భవించింది. కేసీఆర్ పార్టీ పెట్టి జై తెలంగాణ నినాదంతో ఉద్యమాన్ని మొదలుపెట్టాడు. వైయస్ రాజశేఖరరెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయితే.. దానికీ వైయస్ జగన్‌కి ఏమిటి సంబంధం..? జనం నవ్వుకుంటున్నారన్న కనీస ఆలోచన కూడా లేకుండా పచ్చి అబద్ధాలు పవన్ మాట్లాడుతున్నాడు. పైగా 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జత కలిసే టీఆర్ఎస్ ఎన్నికల్లో పోటీ చేసింది. మిగతా పార్టీలు కలిసి పోటీ చేశాయి. 2004 ఎన్నికల్లో టీఆర్ఎస్ కు వ్యతిరేకంగా పోటీచేసింది పవన్, ఆయన అన్నయ్య చిరంజీవి కాదా..? రాష్ట్ర విభజన గురించి పవన్ తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడు. వైయస్ రాజశేఖరరెడ్డి వల్లే విభజన జరిగినట్టు మాట్లాడటం విడ్డూరం.
1962–63లో కూడా తెలంగాణ ఉద్యమం జరిగింది.. మరి, ఆ ఉద్యమం రావడానికి అప్పుడెవరు బాధ్యులు పవన్ కల్యాణ్..? పవన్ కళ్యాణ్ కు కనీసం ఈ మాత్రం విచక్షణ కూడా లేదు. పవన్ కూడా తెలంగాణలో బోలెడన్ని ఆస్తులు కొంటున్నాడు కదా.. అతనూ కూడా కారణమే కదా..? ఆవుతో.. ఎద్దుతో.. మామిడి చెట్టుతో.. పుస్తకం తలకిందులుగా పెట్టి ఫొటోలు దిగుతాడు కదా.. ఆ ఫొటోలన్నీ తానేదో పెద్ద పెద్ద పుస్తకాలు చదివినట్టు మీడియాలో ప్రచారం చేసుకుంటాడు కదా.. పవన్‌కు ఈ ఆస్తులన్నీ ఎక్కడి నుంచి వచ్చాయి..? మరి, తెలంగాణ వాళ్లు దీనికోసం కాదా ఉద్యమం చేసింది. అప్పట్లో పవన్ గురించి కేసీఆర్ ఏం మాట్లాడారు.. మరి, మీ షూటింగ్ లు తెలంగాణలో ఎందుకు ఆపారు.. రిలీజ్ లు ఎందుకు ఆపారు.. మీరే కదా కారణం. చంద్రబాబు వద్ద పవన్ కల్యాణ్ కిరాయి ఒప్పుకున్నాడు.. కూలి తీసుకుంటున్నాడు. కూలి తగ్గట్టుగా పనిచేయడమే పవన్‌కు తెలుసు తప్ప వాస్తవాలు, విచక్షణతో అతనికి పని లేదు. వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మీద ఉద్దేశపూర్వకంగా విషం చిమ్మడం, అసత్యాలు మాట్లాడటం తప్ప, ఆయన మాటల్లో వాస్తవాలు లేవు, పవన్ మాట్లాడే మాటలకు అర్థమేమైనా ఉందా? సీఎం వైయస్ జగన్ మీద పవన్‌కు విపరీతమైన ద్వేషం, కక్ష ఉంది. చంద్రబాబు దగ్గర ఒప్పుకున్న ప్యాకేజీ కోసం తప్పితే.. పవన్ మాటలకు విలువ ఎక్కడిది..? ఇకనైనా, విషం చిమ్మే కార్యక్రమాలు కట్టిపెట్టు.
చంద్రబాబు కోసమే పనిచేస్తానని దమ్ముంటే షమ్‌షేర్‌గా చెప్పొచ్చు కదా పవన్ కల్యాణ్. తాడిచెట్టు ఎందుకెక్కావ్ అంటే దూడ గడ్డికోసం అన్నట్టుగా పవన్ కల్యాణ్ మాటలు ఉన్నాయి. కొద్దిసేపు నేనే ముఖ్యమంత్రి అవుతానంటావ్.. మరి కొద్దిసేపు నేను ముఖ్యమంత్రిని ఎలా అవుతానని అంటావ్.. ఎన్ని సీట్లలో పోటీ చేస్తావ్..? అంటే అది మాత్రం నాకు తెలియదంటావు. ఇప్పటికైనా, ప్రజలకు నిజాయితీతో నిజాలు చెప్పు.. బీజేపీ, టీడీపీతో కలిసి పోటీ చేస్తామని క్లియర్‌గా చెప్పు. తణుకులో నీ పార్టీ అభ్యర్థిని ప్రకటించావ్.. తెనాలిలో నాదెండ్ల మనోహర్ ను ప్రకటించావు. మరి మిగతా చోట్ల ఎందుకు ప్రకటించవు.. 175 సీట్లలో పోటీ చేస్తున్నావా.. లేదా..? మీరు ఎంతమంది వచ్చినా మాకు లెక్కలేదు. కానీ, మేము అంతా ఒక్కటే అని చెప్పటానికి ఎందుకు భయపడుతున్నారు..? ఎందుకు ముసుగు వేసుకుంటున్నారు..?
30 చోట్ల చంద్రబాబు నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లను పెట్టడు. పవనేమో అక్కడ అభ్యర్థులను ప్రకటిస్తాడు. ఆ నియోజకవర్గాలకు వెళ్లి, ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి, మంత్రులపై విషం చిమ్ముతాడు.. ఇదే వారి స్కీమ్. పవన్ 25–30 సీట్ల కంటే ఎక్కువ చోట్ల పోటీచేయడని అందరికీ తెలుసు. – ఒక పార్లమెంటు సీటుకు పోటీ చేసి ముఖ్యమంత్రివి అవుతావా..?
పెందుర్తిలో మహిళ హత్య జరిగితే.. ఆ హత్య చేసిన వ్యక్తి గతంలో పూర్వం వలంటీర్. ఆ హత్యకు వలంటీర్ వ్యవస్థకు ఏమిటి సంబంధం..? అలా అంటే, జనసేన, టీడీపీకి సంబంధించిన వాళ్లు ఎన్ని హత్యలు, ఎన్ని గంజాయి కేసులు, ఎన్ని రేప్ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారు. వాటన్నింటికీ పవనే కారణమా..? అప్పుడెందుకు పవన్ బాధ్యత తీసుకోలేదు..? వలంటీర్లపై రోజుకొక మాట.. పూటకొక మాట చెబుతున్నాడు.
పవన్ కల్యాణ్‌కు సవాల్ విసురుతున్నా.. నిజాయితీ ఉంటే.. 2014 –19 మధ్య నువ్వు , చంద్రబాబు కలిసి చేసిన పాలనలో మీరు ఏం చేశారో.. మళ్లీ అదే పరిపాలనను తెస్తాం అని చెప్పే దమ్ముందా..? మీకు దమ్ముంటే.. ఆ మాట చెప్పండి. ఆ మాట చెప్పి జనం దగ్గరకు వెళ్ళండి. అమరావతి రైతుల దగ్గరకు వచ్చి ఏం చేశావు.. ఎక్కడికి వెళితే అక్కడ ప్రజల్ని మోసం చేసే మాటలు. సినిమా గ్లామర్ తో ప్రజలను అమ్మేసే మాటలు.. పవన్ మాటలు పచ్చిదగాకోరు మాటలు. సామాజికవర్గం ఓట్లను పొట్లం కట్టి బాబుకు అమ్మేయడమే పవన్ స్కీమ్. సీఎం వైయస్ జగన్ గురించి లేనివి ఉన్నట్టుగా చెప్పడానికి ప్రధాని మోదీ, అమిత్ షా దగ్గరికి వెళ్తావ్. ఒక్కరోజు అయినా మోడీని కలిసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించవద్దని, ప్రత్యేకహోదా ఇవ్వాలని అడిగావా..? వాళ్ళ దగ్గర నీకు సత్తా ఉందని చెబుతున్నావు కదా.. సీఎంని ఆట ఆడించే సత్తా ఉంది అని విర్రవీగుతున్నావు కదా.. అంత సత్తా ఉంటే స్టీల్ ప్లాంట్ గురించి, ప్రత్యేక హోదా గురించి మాట్లాడే ధైర్యం లేదా..?
సొల్లు కబుర్లతో ఒక సామాజికవర్గాన్ని రెచ్చగొట్టి వారందర్నీ పొట్లం కట్టి చంద్రబాబుకు అమ్మేయడానికే పవన్ డ్రామాలు, కుట్రలు. పవన్ కుట్రను సామాజికవర్గంతోపాటు రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారు గనుకే.. నిన్ను అక్కడా, ఇక్కడా ఓడించారు. ఇంకా సిగ్గు అనేది లేకుండా మళ్ళీ బయలుదేరాడు. గతంలో కూడా ఓటేయండి.. ప్రశ్నిస్తానన్న పవన్.. చంద్రబాబును ఏం ప్రశ్నించావ్.. ఎవరికి మేలు చేశావ్..? మీ అన్న చిరంజీవిని చూసి అయినా రాజకీయాలు నేర్చుకో పవన్. రాజకీయాలు తనకు సరిపడవన్నాడు.. చక్కగా సినిమాలు చేసుకుంటున్నాడు. నీవేమో.. ఇతర పార్టీల నుంచి మనుషులను తీసుకోను అని ప్రకటనలు ఇచ్చావు. ఈరోజు ఏ పార్టీ నుంచి ఎవరు వస్తారని.. టాటా మ్యాజిక్ వాహనాలు పెట్టినట్టు రండి.. రండి అని పిలుస్తున్నావ్. నీ ఆలోచనకు, మాటలకు నిలకడలేనప్పుడు ఎందుకు మోసపు మాటలు చెప్పడం. నిలకడలేని పనులు ఎందుకు పవన్..? ఏం ఉద్ధరిద్దామని..? ఇకనైనా మోసపు పనులు కట్టిపెట్టు. తప్పుడు మాటలు, అసత్యాలు ఇకనైనా కట్టిపెట్టాలని పవన్‌ను పేర్ని నాని హెచ్చరించారు.

## ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

- మొదటి పేజి తరువాయి
దేశ ప్రజలందరం కలిసి కృషి చేద్దామంటూ గవర్నర్ పిలుపునిచ్చారు. అందరికీ నాణ్యమైన విద్య అందించాలని, మహిళా సాధికారతకు, పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం కలిసి కృషి చేయాలని కోరారు. ఇవన్నీ చేసినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని చెప్పారు.

## విద్యాశాఖపై సీఎం వైయస్ జగన్ సమీక్ష

- మొదటి పేజి తరువాయి
కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్(మౌలిక వసతులు కల్పన) కాటమనేని భాస్కర్, సర్వశిక్షాఅభియాన్ ఎస్పీడీ బి శ్రీనివాసరావు, మిడ్ డే మీల్స్ డైరెక్టర్ నిధి మీనా, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎండీ సీ ఎన్ దీవాన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## తెలంగాణ రైతులకు శుభవార్త... రూ.1 లక్ష లోపు రుణమాఫీ పూర్తి

- మొదటి పేజి తరువాయి
రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రైతులను మురిపించింది. గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ.1 లక్షలోపు రుణాలను మాఫీ చేసినట్టు కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించింది. నేడు... సోమవారం రోజున 10,79,721 మంది రైతులకు చెందిన రూ.6,546.05 కోట్ల రుణాలను మాఫీ చేసింది. దీంతో ఇప్పటి వరకు 16.16లక్షల మంది రైతులకు చెందిన రూ.7,753 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. .

## పవన్ భవిష్యత్తుకే క్లారిటీ లేదు.. మీకేం భరోసా ఇస్తాడు..?

- మొదటి పేజి తరువాయి
పవన్‌కు జై కొడుతూ కొంతమంది పిల్లలు వారి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. మహిళా శక్తి అంటూ తిరిగే టీడీపీ నేతలకు చిత్తశుద్ధి లేదన్నారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడటం, కత్తితో మహిళపై దాడి చెయ్యడమేనా మహిళా శక్తి అంటే..? అని ప్రశ్నించారు.

## రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారు

- మొదటి పేజి తరువాయి
ఇచ్చిందని... ప్రజలకు ఉపయోగపడే సైన్స్ సిటీకి భూమి ఇవ్వమంటే ఇవ్వడం లేదని విమర్శించారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి భూములు అమ్మితే మంత్రి కేటీఆర్ వ్యతిరేకించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లే భూములు అమ్ముతున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడాల్సిన భూములను అమ్ముకుంటూ పోవడం సరికాదని అన్నారు.

## పెండ్లి చేసుకుంటేనే బదిలీ చేస్తారా..? టీచర్లకే ఇదేం నిబంధన

**హైదరాబాద్** :టీచర్లు.. పెండ్లి చేసుకుంటేనే బదిలీ చేస్తామనే నిబంధనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. టీచర్ల బదిలీలపై దాఖలైన పిటిషన్ పై ఇవాళ హైకోర్టు విచారణ చేపట్టింది. బదిలీల ప్రక్రియలో ఏ ప్రాతిపదినక టీచర్లపై వివక్ష చూపిస్తున్నారని హైకోర్టు ప్రశ్నించింది. భార్యాభర్తలు ఒకచోట ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అదనపు అడ్వొకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. ఉపాధ్యాయ దంపతులకు అదనపు పాయింట్లు ఇచ్చినట్టు తెలిపారు. బదిలీలకు సంబంధించి నిబంధనలను సవరించామని, వాటిని అసెంబ్లీ, కౌన్సిల్ ముందు ఉంచినట్లు కోర్టుకు వివరించారు. ఈ మేరకు నిబంధనల మార్పులపై ఏజీ కోర్టుకు మెమో సమర్పించారు. స్టే ఉన్నందున బదిలీల ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపారు. ఎన్నికలు వస్తున్నందున త్వరగా విచారణ చేపట్టాలని ధర్మాసనాన్ని కోరారు. ఏజీ.. మెమో, కౌంటర్లు ఇవాళే ఇచ్చినందున కొంత సమయం కావాలని పిటిషనర్లు న్యాయస్థానాన్ని కోరారు. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న హైకోర్టు కేసు విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.

### వరంగల్‌లో టెన్షన్.. టెన్షన్...

## కాంగ్రెస్ నేతల అరెస్ట్

**హైదరాబాద్** వరంగల్ ?ఎంజీఎం సర్కిల్? వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రజా సమస్యలు, నెరవేరని ఎన్నికల హామీలపై గ్రేటర్ వరంగల్ ?మున్సిపల్? కార్పొరేషన్ ముట్టడికి కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడ పోలీసులు భారీగా మోహరించారు. ప్రధాన రహదారిపై బారికేడ్లను ఏర్పాటుచేశారు. మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ధర్నాకు అనుమతిలేదని పోలీసులు స్పష్టం చేశారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు బారికేడ్లను తోసుకుంటూ ఆఫీస్?వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. కాగా.. వారిని పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్?కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పోలీసుల తీరుకు నిరసనగా నేతలు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు వారిని బలవంతంగా అరెస్ట్?చేసి స్టేషన్?కు తరలించారు. అంతకుముందు వరంగల్, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్, ఎర్రబెల్లి స్వర్ణలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. కొండా మురళి, సురేఖ దంపతులను హౌస్??అరెస్ట్?చేశారు. బీఆర్ఎస్?కు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక తెలంగాణలో వారి ఆటలు సాగవు అని మండిపడ్డారు. అక్రమ అరెస్టలతో ఆందోళనను అడ్డుకోలేరం టూ బీఆర్ఎస్?ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

# 'మెగాలోమానియాక్' సోకి బాబు ఉన్మాదిలా ప్రవర్తిస్తున్నాడు




తాడేపల్లి: పద్ధతి ప్రకారం తండ్రీకొడుకులు, దత్తపుత్రుడు, దివాళా తీసిన కొన్ని పార్టీల నాయకులు ఫుల్ సైజ్ ఆర్కెస్ట్రాలా చేస్తే శబ్ద కాలుష్యం రాష్ట్రం భరించలేని పరిస్థితికి వచ్చిందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. యజమాని చంద్రబాబు డైరెక్షన్‌లో సినిమాల్లో నటుడిగా ఉన్న అనుభవాన్ని రాజకీయ మీటింగ్‌ల వేదికల మీద పవన్ కల్యాణ్ పోషిస్తున్నాడన్నారు. పవన్ మాట్లాడే మాటల్లో పూనకం, అరుపులు, కేకలు, తిట్లు తప్ప ఏమీ ఉండదన్నారు. పవన్ యజమాని వేషాలు మరీ అన్యాయంగా ఉన్నాయని, చంద్రబాబుకు మెగాలోమానియాక్ (అధికారం నా హక్కు, నా సొంతం అనుకోవడం) జబ్బు సోకి ఉన్మాదిలా ప్రవర్తిస్తున్నాడని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన ఏం మాట్లాడారంటే..**
ప్రజలకు, రాష్ట్రానికి సంబంధం లేని అంశాలు, ఎన్నికలకు సంబంధించిన అజెండా లేకుండా వ్యక్తిత్వ హననం, రెచ్చగొట్టే బూతు ప్రసంగాలు, పచ్చి అబద్ధాలు, రెచ్చగొట్టడాన్ని మించి ఫిజికల్‌గా తోసుకుంటూ టీవీ స్క్రీన్లలో కనపడటం, ఎక్కడైనా పోలీసులు ఆపితే చొక్కాలు చింపేసుకొని గొడవ చేయడం, మాకు ఏ చట్టం, ఏ రాజ్యాంగం, ఏ నైతిక సూత్రాలు, పార్లమెంటరీ భాష అవసరం లేదు.. క్వశ్చన్ చేస్తే అరాచకం సృష్టించి.. దాని కోసం ఇల్లు ఎక్కి అరుస్తాం, ఢిల్లీకి వెళ్తాం, ఇంకా అవకాశం ఇస్తే ఐక్యరాజ్యసమితికైనా వెళ్తామనే ధోరణితో ప్రవర్తిస్తున్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో సహజంగానే అధికారంలో ఉన్న వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం పరిపాలనలో చేసిన మంచి ప్రజలకు చెప్పి మళ్లీ ప్రజల ఆశీస్సులు పొందడానికి ప్రయత్నం చేస్తోంది. గతంలో అధికారంలో ఉన్న టీడీపీ ఫలానా మంచి ఆరోజుల్లో చేశాం.. అని పాతవి గుర్తుచేస్తూ, ఏరకంగా ప్రజలకు సంబంధించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పరిపాలనకు సంబంధించి ఉదాహరణలతో చెప్పడానికి చంద్రబాబుకు అవకాశం ఉంది. దత్తపుత్రుడికి ఆ అవకాశం లేదు.. అధికారంలోకి వచ్చే ప్రయత్నం కూడా చేయాలనే ఆలోచన ఆయనలో లేనట్టుంది. పవన్ కల్యాణ్ విశాఖలో మాట్లాడిన కారుకూతలు మామూలు మాటలు కాదు. దేనికి పూనకం, ఎందుకంత ఊగిపోవడం..? ఆవేశంగా డైలాగ్ కొడితే ఫ్యాన్స్ నుంచి కేకలు రావడంతో సీఎం వైయస్ జగన్‌ను సింహాసనం నుంచి దించేస్తానని మాట్లాడుతాడు. స్క్రీన్ మీద సినిమా చూసి ప్రేక్షకులుగా ఎలా రెస్పాండ్ అవుతారో సేమ్ టు సేమ్ పవన్ మీటింగ్‌లోనూ అభిమానులు అదే పాత్ర పోషిస్తున్నారు. అంతకుముందు చిరంజీవికి, తమిళనాడులో రజనీకాంత్‌కు ఎవరికైనా అభిమానుల నుంచి కేకలు రావడం సహజం. పవన్‌కు అభిమానులు కొడుతున్న చప్పట్లు, కేరింతలు రేపు జరగబోయే ఎన్నికలకు, రాష్ట్ర పరిస్థితులకు, పరిస్థితులను చక్కదిద్దడానికి ఏరకమైన ఉపయోగం ఉండదు. అలాంటి పరిస్థితి కూడా ఎక్కడా కనిపించదు. పవన్ మాట్లాడే మాటల్లో పూనకం, అరుపులు, కేకలు, తిట్లు తప్ప ఏమీ ఉండదు. రుషికొండ బద్దలు కొట్టాలంట.. సీఎం లోపల కలిసిపోవాలంట. ఎందుకంత కక్ష.. మళ్లీ నాకు వ్యక్తిగత కక్షలేదని అంటాడు. దీనికి ఏదైనా సమాధానం ఇస్తే దాన్ని వక్రీకరించి మాట్లాడుతారు. పవన్ యజమాని చంద్రబాబు వేషాలు మరీ అన్యాయంగా ఉన్నాయి. అంగళ్లు, పుంగనూరు వద్ద ఏం జరిగిందో ప్రజలంతా చూశారు. కందుకూరులో ఇరుకు సందుల్లో తోపులాట పెట్టి 8 మందిని చంపేశాడు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వం నిబంధనలు తెస్తే దాన్ని అన్యాయం, అరాచకమంటూ బిల్డప్ ఇచ్చాడు. అంగళ్లు, పుంగనూరు ప్రాంతాల్లో రెచ్చగొట్టి టీడీపీ కార్యకర్తలతో అరాచకం సృష్టించి పోలీసులతో దాడి చేయించాడు. చంద్రబాబు తమ్ముళ్లు సృష్టించిన విధ్వంసంలో 50 మంది పోలీసులు గాయాలు, ఒక కానిస్టేబుల్‌కు కళ్లు పోయాయి. పోలీసులంతా సంయమనం పాటించారు. కానీ, చంద్రబాబు ఉద్దేశం మాత్రం అక్కడ ఘోరం జరగాలి.. కాల్పుల్లో టీడీపీ కార్యకర్తలు పోయినా పర్వాలేదు, రాష్ట్రంలో శాంతిభద్రత సమస్య సృష్టించి ప్రజలను గందరగోళంలో పడేయాలని ఆశించాడు. అది జరగకపోవడంతో తనపై హత్యాయత్నం జరిగిందని, సీబీఐ ఎంక్వైరీ జరిపించాలని రాష్ట్రపతి, ప్రధానమంత్రికి ఏకంగా 9, 10 పేజీల లేఖ రాశాడు. ఆ లేఖలో చంద్రబాబు గురువులు, టీడీపీ మార్గదర్శకులు రామోజీరావు, రాధాకృష్ణ పత్రికల్లో వచ్చిన బ్యానర్ స్టోరీలు, వార్తలు, కల్పిత కథనాలు అంటించాడు. లాస్ట్‌లో ముక్తాయింపుగా హత్యాయత్నం జరిగినట్టుగా ఆరోపణ చేస్తూ సీబీఐ ఎంక్వైరీ కోరాడు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సీబీఐ రాష్ట్రంలో అడుగుపెట్టేందుకు వీల్లేదని జీవో విడుదల చేశాడు. చంద్రబాబు గురువు రామోజీరావు సీబీఐ అనే కుక్క తోక కత్తిరించిన హీరో చంద్రబాబు అని కార్టూన్ కూడా వేశాడు. చంద్రబాబు రాసిన లేఖలో ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో వచ్చిన కల్పిత వార్తలనే పొందుపరి చాడు. చంద్రబాబుకు మెగాలోమానియాక్ (అధికారం నా హక్కు, సొంతం అనుకోవడం) జబ్బు ఉంది. అధికారం చేపట్టేందుకు తనకు మించిన అర్హులు లేరనుకోవడం, అధికారం లేకపోతే అహంకారం పెంచుకోవడం, ఉన్మాదంగా మారడం ఈ జబ్బు లక్షణాలు. మామ కట్టుకున్న కోట గుడారంలో తోడేలుగా చంద్రబాబు దూరాడు. కూతురుని ఇవ్వడం ద్వారా అల్లుడ్ని చేసుకోవడం ద్వారా గుడారంలో దూరిన తోడేలు రాష్ట్రానికి శనిలా, సులభంగా వదిలించుకోని జాడ్యంలా అల్లుడి రూపంలో ఇచ్చానని, పెద్ద తప్పు చేశానని ఎన్టీఆర్ బతికుంటే అనుకొని ఉండేవారేమో అనిపిస్తోంది. చంద్రబాబు కాంగ్రెస్‌లోనే కంటిన్యూ అయ్యి ఉండి మ్యానిపులేషన్స్ తెలుసుకాబట్టి ఒక్కసారి సీఎం అయ్యి ఉండేవాడేమో.. కానీ ఎన్టీఆర్ బతికి ఉండి ఉంటే నేను దెబ్బతిని మోసపోవడం కాదు, బాబును అల్లు డ్ని చేసుకొని రాష్ట్రానికే నష్టం కలిగించాను అనుకువాడని అనిపిస్తోంది.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
15 ఆగస్టు 2023
www.subhatelangana.in


# ఓంకార్ నగర్ వాసులకు విద్యుత్ మీటర్లు ఇవ్వాలని

- ఎంసిపిఐ( యు )మియాపూర్ డివిజన్ కమిటీ తరుపున వినతి



**శుభ తెలంగాణ :**మియాపూర్ టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ పరిధిలోని ఓంకార్ నగర్ లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఈరోజు మియాపూర్ లోని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (%ూణజు%) కి ఎం సిపిఐ (యు ) మియాపూర్ డివిజన్ తరపున నుండి వినతి పత్రం అందించడం జరిగింది. ఎం సిపిఐ యు( యు ) డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్లోని ఓంకార్ నగర్ వాసులు అనేక సంవత్సరాల నుండి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. వారికి విద్యుత్ వినియోగం గురించి ఇంటింటికి మీటర్లు ఇవ్వాలని గతంలో అనేక సంవత్సరాల నుండి అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా ఓంకార్ నగర్ వాసులకు ఇంటింటికి విద్యుత్ మీటర్లు ఇచ్చి చీకటిలో జీవిస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు వెలుతురు ఇచ్చి ఆదుకోవాలని ఎ డి ఇ (%ూణజు%) కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బి. విమల, జి లలిత, ఇషాక్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకి జంగం మల్లేష్ ఆధ్వర్యంలో బెల్ట్స్ పంపిణీ



**శుభ తెలంగాణ :** మియాపూర్ డివిజన్ ఎం ఏ నగర్ లోని ప్రాథమిక పాఠశాల లో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్కూల్ పిల్లలకి జంగం మల్లేష్ ఆధ్వర్యంలో బెల్ట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యరేఖ మరియు శ్రీనివాస్ స్కూల్ టీచర్స్ నవనీత మంజుల అన్నపూర్ణ మల్లేశ్వరి మరియు కాలనీవాసులు జంగం సుజాత బోయ పాండు బోయ రవి జంగం సాయికుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బేడ బుడగ జంగాలను గుర్తించిన పార్టీ కే మా మద్దతు

- 5 ఎమ్మెల్యే,2 ఎంపీ సీట్లు ఇవ్వాలని జంగాల డిమాండ్




**శుభ తెలంగాణ :**బేడ బుడగ జంగాల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి,బచ్చన్నపేట మండల అధ్యక్షుడు సిరిపాటి రామదాస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పత్రి నర్సింహులు,జిల్లా అధ్యక్షుడు పర్వతం యాదగిరి,రాందాస్ లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికి బేడ బుడగ జంగాలకు ఏ ప్రభుత్వం న్యాయం చేయడం లేదని అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గాని,కేంద్ర ప్రభుత్వం గాని ప్రత్యేక చొరవ తీసుకొని బుడగ జంగాలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.40 లక్షలకు పైగా జనాభా కలిగి ఉన్న మమ్మల్ని ఏ రాజకీయ పార్టీ గుర్తింపు ను ఇవ్వడం లేదని,బేడ బుడగ జంగాలను గుర్తించిన పార్టీ కే మా మద్దతు ఉంటుందని,జంగాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో జంగాలకు 5 ఎమ్మెల్యే సీట్లు,2 ఎంపీ సీట్లు కేటాయించాలని లేకుంటే ఎలక్షన్ ను బైకాట్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల వెంకటయ్య,వానరాశి యాదగిరి,సిరిపాటి యేషయ్య,పత్రి తిరువాటి,తూర్పాటి ఎల్లయ్య,సిరిపాటి భీమయ్య,నర్సయ్య, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయం ముందే మురికిమయం...



**శుభ తెలంగాణ :**ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు ఒక ధైర్యం తమకు ఏ సమస్య వచ్చినా పరిష్కారం కొరకు ప్రభుత్వ కార్యాలయాలవైపు చూడాల్సిందే.అయితే అదే కార్యాలయంకే సమస్య ఉంటే ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం లోని ఎంపీడీఓ కార్యాలయం ముందు రోడ్డు మురికి మయంగా దర్శనమిస్తుంది.గత కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ పట్టించుకునే అధికారి కరువయ్యారు.ఈ దుస్థితి స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ప్రధాన మార్గం కి అడుగు దూరంలోనే ఉండటం గమనార్హం.ఎంపీడీఓ కార్యాలయం లో దాదాపు ఎనిమిదికి పైగా కార్యాలయాలు ఉండగా నిత్యం అదే మార్గం గుండా అధికారులు రాకపోకలు సాగిస్తున్నారు.అయిననూ ఆ మార్గం దుస్థితి చూస్తున్న ఆయా శాఖల అధికారులకు వారు ప్రయాణించే మార్గాన్నే మరమత్తులు చేపించుకునే ధ్యాస లేదా అని ప్రజలు అనుకుంటున్నారు.ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వ కార్యాలయాలలోనే సమస్యలు కనిపిస్తుండగా ఇక ప్రజల సమస్యల విషయం ఏంటి అని స్థానికులు సంకొచిస్తున్నారు.అలానే నిత్యం స్కూల్ బస్సులు ఆటోలు పాదచారులు తో రద్దీగా ఉండే ఆ మార్గాన్ని మరమత్తులు చేపించక నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అలానే కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు కూడా ఆ మార్గం గుండా ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు.అయితే ఇటీవల కాలంలో అదే మార్గం గుండా నూతనంగా సిసి రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికీ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు ఆ కొరవను ఎందుకు పూర్తి చెయ్యలేదు అని ప్రజలు అనుకుంటున్నారు.కనుక త్వరగా ఆ మార్గాన్నీ ప్రజలకు ఇబ్బంది కలుగకుండు నిమిత్తం మరమత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# కొండపి నియోజకవర్గం 6 మండలాల అధ్యక్షులతో జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్



**శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ గారి ఆధ్వర్యంలో కొండపి నియోజకవర్గం ఆరు మండలాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించడం జరిగింది. కొండపి నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వంలో కొంతమంది అవినీతిపరుల ఆగడాలకు అడ్డుకట్ట వేసి, ప్రజలను నిజాయితీ వైపు నడిపిస్తున్న జనసేన మండల అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది, రాబోయే ఎన్నికల రేసులో కొండపి కూడా పోటాపోటీగా అధికార పార్టీకి ప్రతిపక్ష పార్టీకి డి అంటే డి అనే విధంగా మండల అధ్యక్షులు సిద్ధమయ్యారు, ప్రజలను చైతన్యవంతులుగా చేస్తూ, వైసిపి అవినీతిని ఎండకడుతూ, వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల కోసం ప్రతినిత్యం పోరాటం చేస్తూ, విజయం వైపు ప్రయాణిస్తున్న ఆరు మండలాల అధ్యక్షులకు శుభాకాంక్షలు అంటూ ప్రకాశం జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ రియాజ్ గారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్టెం ప్రసాద్, మేడా రమేష్ నాయుడు, కనపర్తి మనోజ్ కుమార్, ఐయినాబత్తిని రాజేష్, గూడా శశిభూషణ్, కందుకూరి రాంబాబు, విశ్వం, చంద్రశేఖర్, మరియు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ఓంకార క్షేత్రం ముజఫర్ అహ్మద్నగర్ నూతన కమిటీ ఎన్నిక



**శుభ తెలంగాణ :**ఓంకార క్షేత్రం ముజఫర్ అహ్మద్నగర్ నూతన కమిటీ ఎన్నిక
మియాపూర్ డివిజన్ లోని ముజఫర్ అహ్మద్ నగర్ లోని ఓంకార క్షేత్రం నూతన కమిటీని ముజఫర్ అహ్మద్నగర్ ప్రజలు ఓంకార క్షేత్రం ప్రాంగణములు లో బస్తి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం అయినది . ఈ సమావేశంలో బస్తివాసులు సమావేశమై ఓంకార క్షేత్రం అభివృద్ధి చేయుటకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా తాండ్ర కళావతి, సలహాదారులుగా తుడుం అనిల్ కుమార్, అధ్యక్షులుగా శ్రీ వైవి కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా బచ్చల శ్రీనివాస్ ,లాలయ్య, నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా లాసాని రాజు, జాయింట్ సెక్రెటరీలుగ అంగడి రోహన్, ఆంజనేయులు, ఏ.చంద్ర శేఖర్ కోశాధికారి పి.వీరేశం కల్చరల్ సెకరెటరీలుగా కోడిపాక రాజు, మేల రవి గారులను ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా కే రవి, కే పవన్ ,ఎస్.కుర్మయ్య ,డి.మధుసూదన్, ఎం రాములు, హనుమంత్, రవికాంత్ బి.విజయ్, బి.అనిల్ రెడ్డి,డి. బాల్ రాజ్,యం. చందర్,పి. యాదయ్య,పి. వినోద్, మరియు సభ్యులుగా 45 మమందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు వై.వీ. కృష్ణారావు మాట్లాడుతూ ఓంకార క్షేత్రాన్ని అభివృద్ధి చేయుటకు కమిటీ సభ్యులు బస్తివాసులు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# జగనన్న కాలనీకి కావాల్సిన సౌకర్యాలను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని





**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణంలోని పసుమర్రు నందు జగనన్న కాలనీలో 11 వ తారీకు జరిగిన రివ్యూ మీటింగ్ కు సంబంధించి జగనన్న కాలనీకి కావాల్సిన సౌకర్యాల నిమిత్తం పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ షేక్. రఫాని, తహసిల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. గోవిందరావు, పబ్లిక్ హెల్త్ డిఈ, ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, టిపిఎస్, హౌసింగ్ డిఈ, ఏఈ లు సర్వేయర్లు తగు చర్యల నిమిత్తం పరిశీలించారు అక్కడ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు మున్సిపల్ ఛైర్మన్ షేక్.రఫాని తెలిపారు.

# స్పందన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి.

**పోలీస్ స్పందన కార్యక్రమంకు 81 ఫిర్యాదులు**

**ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్**



**శుభ తెలంగాణ :**ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల సత్వరం పరిష్కరించడానికి సోమవారం ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించారు. పిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖీ మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.జిల్లా ఎస్పీ ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో వెంటనే మాట్లాడి స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టప్రకారం విచారణ జరిపి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం





**శుభ తెలంగాణ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం చౌదరి గూడ లో నూతన మినరల్ వాటర్ ప్లాంట్ నీ ప్రారంభోత్సవం చేసిన సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ చౌదరిగూడ గ్రామం లో పసులాది మల్లేష్ గంగోత్రి మినరల్ వాటర్ ప్లాంట్ నీ ప్రారంభోత్సవం సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ చేతుల మీదగా ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు మందా స్వామీ దాస్,మంచాల సుధాకర్, నాయకులు,బండ్లగుడా నాగేష్,పాలడుగు సందీప్ రెడ్డి, ఏనుతుల నాగేష్, కిష్టయ్య,మందా విజయ్,నర్సింగ్,కృష్ణ,సురేష్ మరియు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు నిర్మించడానికి నిధులు విడుదల చేసిన ఆర్ అండ్ బి విభాగము.





**శుభ తెలంగాణ :**ఆంధ్రప్రదేశ్ రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖ విడుదల చేసిన జీవో ప్రకారం చిలకలూరిపేట మండలానికి నూతనంగా రోడ్లు నిర్మించడానికి నిధులు విడుదల చేసిన ఆర్ అండ్ బి విభాగము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు విడదల రజనీ ఆదేశాల మేరకు యుటి రోడ్డు చిలకలూరిపేట నుండి కోటప్పకొండ వరకు విడుదల చేసిన నిధులు రూ. 675.00 లక్షలు మరియు సాతులూరు నుండి మురికపూడి వరకు కేటాయించిన నిధులు రూ. 825.00 లక్షలు ఈ రోడ్ల పనులకు అతి త్వరలోనే టెండర్లకు ఆహ్వానిస్తారు.
ఒక్క నెలలోనే ఈ రోడ్ల పనులు ప్రారంభించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. కావున ఈ రోడ్లను చిలకలూరిపేట వైసీపీ పార్టీ నాయకులైన విడదల గోపి , మున్సిపల్ ఛైర్మన్ షేక్.రఫాని , ఆర్ అండ్ బి డీఈ మరియు మున్సిపల్ డిఈ టిడ్కో హౌసెస్ వద్ద ఉన్న మెయిన్ రోడ్డు ను సందర్శించారు.

# ప్రజా సమస్యల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు ,ప్రజా ప్రతినిధులు విఫలం

## తహశీల్దార్ కార్యాలయ ధర్నాలో సిపిఎం నేతల ధ్వజం...




**శుభ తెలంగాణ :**వలిగొండ మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారంలో మండల స్థాయి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈరోజు సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపుమేరకు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఇన్చార్జి తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం 37 గ్రామపంచాయతీ లతో జిల్లాలో అతిపెద్ద మండలం గా ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారులు పాలకుల వైఫల్యం కారణంగా అనేక సమస్యలతో మండల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు మండల కేంద్రంలో భువనగిరి నల్గొండ రహదారికి అనుసంధానంగా ఉన్న మూసి బ్రిడ్జి పై పెద్ద ఎత్తున గుంతలు పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వంగానే అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకునే పరిస్థితులు లేవన్నారు ప్రభుత్వం గృహలక్ష్మి పథకం దరఖాస్తులకు నిరంతర ప్రక్రియ అని చెబుతూనే ఈనెల 10 వరకు మాత్రమే దరఖాస్తులను స్వీకరించడం ద్వారా అనేకమంది పేదలు నిజమైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకొని పరిస్థితి వచ్చిందని ఆ రోజు నుండి నేటి వరకు వందలాదిమంది తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన దరఖాస్తులను తీసుకోవడం లేదని వెంటనే ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి ఈ నెల 31 వరకు దరఖాస్తులను స్వీకరించాలని డిమాండ్ చేశారు వలిగొండ నుండి పులిగిల్ల వరకు అధ్వానంగా మారిన బీటీ రోడ్డుకు మరమ్మత్తులు వెంటనే చేయాలని మండల వ్యాప్తంగా వర్షాలు వచ్చినప్పుడు ప్రజల్ని ప్రయాణాలు చేయకుండా అడ్డుకుంటున్న పది గ్రామాల్లో కల్వర్టులపై నూతన కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వలిగొండ పేరుతో బీబీనగర్ లో కొనసాగుతున్న బాలికల గురుకుల పాఠశాలలను వలిగొండకు మారుస్తూ నూతన భవనాలు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు వలిగొండ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 29 లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేసి ఇల్లు లేని పేదలకు పంపిణీ చేయాలని వలిగొండ జూనియర్ కళాశాల వద్ద నిర్మాణంలో ఆగిపోయిన బస్టాండ్ ను వెంటనే పూర్తి చేయాలని వలిగొండ మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు వెంకటాపురం లక్ష్మీ నరసింహ స్వామి గుట్ట అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి గుట్టను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు ఇంకా అనేక సమస్యలు స్థానిక తహసిల్దార్ గారికి వినతి పత్రం ద్వారా అందించారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ చీర్క శ్రీశైలం రెడ్డి కూర శ్రీనివాస్ కల్కూరి రామచందర్ సిపిఎం మండల నాయకులు గాజుల ఆంజనేయులు కొండే కిష్టయ్య వాకిటి వెంకటరెడ్డి కందడి సత్తిరెడ్డి బుగ్గ చంద్రమౌళి కల్కూరి ముత్యాలు మొగిలి పాక గోపాల్ కర్ణకంటి యాదయ్య కవిడే సురేష్ దుబ్బ లింగం భీమనబోయిన జంగయ్య ప్రజా సంఘాల నాయకులు రాధారపు మల్లేశం వేముల నాగరాజు కొమ్ము స్వామి ధ్యాన బోయిన యాదగిరి దొడ్డి బిక్షపతి కందగట్ల సాయి రెడ్డి గుండెపురి నరసింహ పిట్టల అంజయ్య ఉండ్రాటి పాపయ్య మారబోయిన నరసింహ దండం నర్సిరెడ్డి వడ్డమాని వెంకటయ్య వేముల చంద్రయ్య ,చేగురి నగేష్,జక్క రాఘవరెడ్డి వడ్డమాని మధు తాందారుపల్లి గోపాల్ చేగూరి నరసింహ వేముల లక్ష్మయ్య పెద్ద బోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ సైనికులకు ఘన సన్మానం



**శుభ తెలంగాణ :**77వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకోబోతున్న సందర్భంగా ముందుగా భారత మాజీ సైనికులకు జనసేన పార్టీ తరపున చిరు సత్కారం ..... చిలకలూరిపేట పట్నంలోని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి తోటరాజ రమేష్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి భారత మాజీ సైనికులు దావల విలియం జోసఫ్, కోటేశ్వరరావు, అక్క . జయమ్మ గార్ల దగ్గరికి వెళ్లి శాలవాలతోటి, పూల దండలు తోటి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ దేశభక్తి కలిగి నిస్వార్థంగా తన ప్రాణాలను పణంగా పెట్టి సైనికులు దేశానికి సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తారని అన్నారు.దేశాన్ని ప్రేమించిన వాళ్ళు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉంటారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పే మాటలను ప్రతి జనసైనికుడు పాటిస్తారని రాజారమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్, సాంబ, మల్ల కోటి, ముద్దా యోబు,, సూర్య, పసుపులేటి సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో మద్రసా విద్యార్థులకు ఉర్దూ క్విజ్ పోటీలు



**శుభ తెలంగాణ :** 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని మద్రసా..మిఫ్తహుల్..ఉలుమ్ విద్యార్థులకు మౌలానా హిదాయతుల్లా, మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్ గారి పర్యవేక్షణలో ఉర్దూ క్విజ్ పెట్టడం జరిగింది.. పోటీలో గెలిచిన విద్యార్థులకు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్. ఇస్మాయిల్ తరపున ఆగస్టు 15 రోజున బహుమతులు ఇవ్వబడును. ఈ కార్యక్రమంలోదముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, మౌలానా హిదయతుల్లా, మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్, పాల్గొన్నారు.

## అన్నదాత బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి సందర్భంగా శివం ఫౌండేషన్ అనాధలకు అన్నదానం



**శుభ తెలంగాణ :** విద్యాదాత అన్నదాత ఆదర్శనేత నేత దర్శి మాజీ సభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతిని పురస్కరించుకొని శివం పౌండేషన్ ఛైర్మెన్ గొల్లపూడి శ్రీహరి నేతృత్వంలో ఒంగోలు రిమ్స్ ప్రాంగణంలోని రోగులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చీమకుర్తి ఎం ఆర్ ఓ పిన్నిక మధుసూదన రావు హాజరయ్యి బూచేపల్లి సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూచేపల్లి సుబ్బారెడ్డి సేవకు ప్రతిరూపం అని, వేలాది మంది పేదలకు అన్నదానంతో పాటు విద్యాదానం ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించిన సేవా తాత్పరుడు అని అన్నారు. ఆయన బాటలోని శివం పౌండేషన్ అన్నదాన కార్యక్రమం చేస్తూ సమాజంలో మంచి స కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నానని అని పేర్కొన్నారు. ప్రజా గాయకుడు నూక తోటి శరత్ బాబు మాట్లాడుతూ బూచేపల్లి సుబ్బారెడ్డి కుటుంబం సేవకు ప్రతిరూపంగా నిలిచిందని ఎన్నో మంచి కార్యక్రమాలకు ఇతోదికంగా సహాయం అందించేవాడని, పేద బడుగు బలహీన వర్గాలకు దగ్గర మనిషి అని కొనియాడారు. జర్నలిస్టులు బొడ్డు శ్రీను,కోసూరి శ్రీదేవి, నాగాంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా నూతన ఎం ఆర్ ఓ గా బాధ్యతలు చేపట్టిన మతీన్

- నూతనంగా ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన మతీన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూక్

**శుభ తెలంగాణ :** నూతనంగా ఎం ఆర్ ఓ గా వచ్చిన కాప్ర మండల్ ఎం ఆర్ ఓ మతీన్ ని కలసిన జవహర్ నగర్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్ధిన్ ఫరూఖ్,మైనారిటీ ప్రెసిడెంట్ ఎండీ రఫీక్,మైనారిటీ జనరల్ సెక్రటరీ ఎండీ మతీన్,బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## దళిత ద్రోహి జగన్ మోహన్ రెడ్డి - తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

- ఎస్సీలు అంటే జగన్ రెడ్డికి చిన్నచూపు ఎందుకు?.....
- ఎస్సీలు సంక్షేమానికి , అభివృద్ధికి అర్హులు కాదా ?.....



**శుభ తెలంగాణ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని (దళితులను) ఎస్సీ కులానికి చెందిన వారిని సంక్షేమానికి , అభివృద్ధికి దూరంగా పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. 2019 మే నెల 30న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ను మూడు కార్పొరేషన్ లుగా (మాల , మాదిగ , రెల్లి ) విభజించి బడ్జెట్ కేటాయించకుండా ఎస్సీలకు సంక్షేమ పథకాలు పంచిపెట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని , రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాలు నిరుపయోగంగా మారాయని మోషే ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎస్సీలకోసం అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు , ఇన్నోవా కార్లు , జేసిబీలు , ట్రాక్టర్లు , ఆటోలు మంజూరుచేయడమే కాకుండా వాటిని తక్షణమే పంపిణీచేసి యజమానులుగా తయారుచేశారని , ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా ఎస్సీ కాలనీలలో మౌలిక వసతులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని మోషే గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఎస్సీల మీద దాడులు , దౌర్జన్యాలు , హత్యలు , శిరోముండనాలు , మహిళలపై అత్యాచారాలు చేయించడమే ధ్యేయంగా పెట్టుకున్నారే తప్పా సంక్షేమం , అభివృద్ధి అన్నమాట ఎక్కడా వినబడలేదని ఎస్సీలు అంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చిన్నచూపు ఎందుకని మోషే ప్రశ్నించారు . ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చే 27 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేయడం , ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించడంలో దేశంలోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మించిన ముఖ్యమంత్రి లేరని , మరొకసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఎస్సీ కులానికి చెందిన వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడిచిపెట్టి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మోషే ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ కులానికి చెందిన వారికి పాతరోజులు గుర్తుకురాకుండా ఉండాలంటే , సంక్షేమపథకాలు సకాలంలో అందాలంటే , ఎస్సీ కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే 2024 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి , నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని దీనికోసం రాష్ట్రంలోని ఎస్సీ కులానికి చెందిన వారందరూ పార్టీలకు అతీతంగా తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన బాధ్యత , ఆవశ్యకత ఉందని మోషే పిలుపునిచ్చారు.

## ఎంబీబీఎస్ విద్యార్థికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన గౌరవ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**శుభ తెలంగాణ :** మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ వార్డ్ మెంబర్ సోషల్ మీడియా గ్రామ శాఖ ఇన్చార్జ్ మహంకాళి అశోక్ కుమారుడు సాయి తేజ ఆదిలాబాద్ జిల్లాలో రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్న కారణంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర పంచాయతీరాజ్ %ు% గ్రామీణాభివృద్ధి శాఖ మరియు మంచినీటి సరఫరా విభాగం మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు ఈరోజు పర్వతగిరి లోని తన స్వగృహానికి పిలిపించుకొని అభినందనలు తెలియచేసి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.



ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండలం జడ్పిటిసి %ు% జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, సింగిల్ విండో మాజీ చైర్మన్ నగరగంటి కొమరయ్య, డైరెక్టర్ కల్వకొలను జనార్ధన రాజు, మాజీ ఎంపీటీసీ నాయిని ప్రవీణ్ రెడ్డి ,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు ఎర్ర సంపత్, వార్డు సభ్యులు శివరాత్రి ఉప్పలయ్య మాజీ ఉపసర్పంచ్ మహంకార దేవేందర్, శివరాత్రి గణేష్, మండల నాయకులు రాయి శెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


## మృతుని కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం.



**శుభ తెలంగాణ :**గూడూరు మండల కేంద్రములోని, గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన నాగేల్లి సందీప్ గారు ఇటీవలే అనారోగ్యంతో హఠాత్మరణం చెందగా, వారి కుటుంబ సభ్యుల్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుడిగే సతీష్ కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. తక్షణ ఆర్థిక సహాయకంగా రూ. 5000 లు అందజేయడం జరిగింది. వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ , మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, యువజన మండల అధ్యక్షుడు చంటి స్వామి, టౌన్ అధ్యక్షుడు రసూల్, సిటీ యూత్ అధ్యక్షుడు మండల మల్లేష్, పడమటి తండ సర్పంచ్ గుగులోత్ హస్సేని బాలు నాయక్, మండల నాయకులు సూర గంగయ్య, శంకర్, వీరాస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు జన్ను రాజు మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివ కుమార్ జన్మదిన వేడుకలు....

### హాజరైన మాజీమంత్రి సర్వే సత్యనారాయణ, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగా రెడ్డి..



**శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రొక్కం సత్తి రెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన జనహృదయనేత టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు కొత్తకూర్మ శివకుమార్ జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ కేంద్ర సహాయ మంత్రి సర్వే సత్యనారాయణ, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి హాజరు కావడం జరిగింది. అనంతరం కేంద్ర మాజీ సహాయ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జనహృదయనేత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కమిటీ సభ్యుడు, రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. సందర్భంగా ఆయన పుట్టినరోజు జరుపుకోవడం నాకెంతో సంతోషంగా ఉందని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవలన్నారు. రాబోయే రోజుల్లో కోతకుర్మ శివకుమార్ కు మంచి భవిష్యత్ ఉందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీసీలకు కేటాయిస్తే ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రాం రెడ్డి, వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, జడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్, జడ్పిటిసి బింగి దాస్ గౌడ్, ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, మహంకాళి దాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, మండల సోషల్ మీడియా మూల ప్రవీణ్ కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించిన గౌరారం సర్పంచ్..




**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ సిందే జన్మదిన వేడుకలలో పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనను గౌరారం గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వారు నిండు నూరేళ్ల కలకాలం చల్లగా ఉండాలని మళ్లీ ఆయన ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా రావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు దొడ్ల నరసింహులు కోంద్ర విట్టల్ బలరాం శీను రేంజర్ల సాయిలు రాజు దత్తు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జడ్పిటిసి, సిఎన్ఆర్



**శుభ తెలంగాణ :** వలిగొండ మండలం లోని అరూరు గ్రామంలో కసిర బోయిన హరికృష్ణ అనారోగ్య కారణంగా అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు అదేవిధంగా బిజెపి రాష్ట్ర నాయకులు చిట్టెడి నరసింహారెడ్డి ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో అరూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ ,సుంకిశాల పరమేష్ ,జింకల మల్లేష్, వెలిమినేటి పెంటయ్య కాలేటి చందర్ మల్లయ్య యాదవ్ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..






**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని పిట్లం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ తో టపాకులు కాలుస్తూ ఎమ్మెల్యే పై పూల వర్షం కురిపిస్తూ అంగరంగ వైభవంగా ఆటపాటలతో మండల కేంద్రం లోని పండగ వాతావరణం లో అంబేద్కర్ చౌరస్తాలో గజమాలతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని ఎల్లవేళలా పిట్లం మండల కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ప్రజలందరికీ ఆశీర్వాదం నాపై ఉండాలని ఎల్లప్పుడూ మీ సేవను మరవకుండా కొనసాగిస్తానని ప్రజాసేవకే అంకితం అని వారు అన్నారు మళ్ళీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించ గలరని కోరుకుంటూ పిట్లం మండల ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత విజయ్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసవి సావిత్రి రమేష్ ,డిసిసిబి డైరెక్టర్ సాయి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శపథం రెడ్డి ,పిట్లం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దేవేందర్ రెడ్డి ,పిట్లం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాంపూర్ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి, పిట్లం మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నారం వెంకటరామిరెడ్డి, కుమ్మరి రాములు, ప్రతాప్ రెడ్డి, మరియు బత్తిని జగదీష్, రహమతుల్లా ,నర్సాగౌడ్, కుమ్మరి యాదగిరి, షఫీ, కరీం, మైపాల్ రెడ్డి, పిట్లం సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ పార్టీది సుస్థిరస్థానం

- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- 17న హరీష్ రావు పర్యటన విజయవంతానికి చర్యలు



**శుభ తెలంగాణ :**తెలంగాణ ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ పార్టీని సుస్థిరమైన స్థానమని జిల్లా బిఆర్ఎస్ అగ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఉద్ఘాటించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా, ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేర్చిన పార్టీగా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల గుండెచప్పుడుగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని అబద్దపు హామీలిచ్చినా ప్రజలు వారిని నమ్మరని చెప్పారు. కాంగ్రెస్ పాలనతని పైరవకారుల విధానాన్ని, గోపిడీ విధానాలను ప్రభులు ఎన్నటిడే మర్చిపోరని అన్నారు. కెసిఆర్ పాలనలో పైరవీలు, దందాలు లేకుండా నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల ధరి చేరుతున్నాయని ఆయన వివరించారు. ఇంటింటికీ జరిగిన మేలును గుర్తుచేయడమే బాధ్యతగా బిఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. మరో ఇరవైయేండ్లు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీనే అధికారమని, కెసిఆర్, కేటిఆర్ సరితూగగలిగే నాయకులు లేరని చెప్పారు. ఈనెల 17న నియోజకవర్గంలో మంత్రి హరీష్ రావు, సచితారెడ్డి పర్యటించనున్నారని, 68.21కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించున్నారని చెప్పారు. పర్యాటనను విజయవంతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, సీనియర్ నాయకులు నోముల కృష్ణాగౌడ్, డిసిసిబి వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య, మార్కెట్ చైర్మెన్ ఏర్పుల వందయ్యు, ఎంపిపిలు కృపేష్, నర్మద, మండల పార్టీ అద్యక్షులు రమేశ్ గౌడ్, కిషన్ గౌడ్, బుగ్గరాములు, చీరాల రమేష్, మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య, అవ్వాల వెంటకరెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, రొక్కం చంద్ర శేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్మెట్లో "మేరీ మట్టి మేరా దేశ్" కార్యక్రమం...




**అబ్దుల్లాపూర్మెట్, నిశుభ తెలంగాణ :**భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన అమృత్ ఉత్సవాల్లో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ, పిలుపుమేరకు ఆదివారం అబ్దుల్లాపూర్మెట్ మండలంలో అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీ సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో "మేరీ మట్టి మేరా దేశ్" కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరించి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, గ్రామప్రజలు, గ్రామ సిబ్బంది మట్టి ప్రమిదలో దీపం వెలిగించి మట్టి చేతిలో పట్టుకొని. అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను బానిస మనస్తత్వాన్ని ప్రారదోలేందుకు నేను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను ఎంతో గొప్పదైన దేశ వారసత్వాన్ని ప్రోత్సహించడాని, సంరక్షించడాని గర్వంగా భావిస్తానని కృతజ్ఞశిస్తున్నారు. దేశ ఐక్యత, సంఘీభావం కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను నేను నా దేశం పట్ల నా విధులు, బాధ్యతలను గౌరవిస్తానని దేశ రక్షణ ప్రతిష్ట ప్రగతి కోసం అంకితం అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్న అభివృద్ధి చెందిన దేశంగా 2047లో భారతదేశ దృక్పథాన్ని ముందుకు తీసుకు వెళ్ళేందుకు సహకరిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. గ్రామ ప్రజల, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మమత, వార్డు సభ్యులు మొగుళ్ళ జీవన్ రెడ్డి, తూర్పునూరి జంగయ్య గౌడ్, రాజేశ్వరి, బోడిగే రమాదేవి, గుండే కల్పన, మాచగోని సంతోష, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల పర్యటనలో సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని- ఎమ్మెల్యే రెడ్యానాయక్







**శుభ తెలంగాణ :**దేశంలోని ఎక్కడ లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు సోమవారం గ్రామాల పర్యటనలో భాగంగా పకీరతండా, బూర్గుంపాడు, దుబ్బ తండా కన్నెగుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు తో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. కార్యకర్తలు ప్రజలు ఆట పాటలతో కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ కెసిఆర్ కిట్ నిరుపేదలకు మూడు లక్షలతో గృహ లక్ష్మి పథకం క్రింద ఇండ్లు మంజూరి ఇస్తున్నామని అన్నారు , దళిత బంధు బిసి బందు లక్ష రూపాయలు ఇస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలు నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నున్న రమణ , మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, మున్సిపాలిటీ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, జెడ్పిటిసి కమల రామనాథం, మండల యూత్ అధ్యక్షులు హరీష్, మాజీ జెడ్పిటిసి గొల్ల చర్ల సత్తిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ గూగులోత్ సునీత వీరన్న , సర్పంచ్ బజ్జూరి ప్రమీల రెడ్డి, సర్పంచ్ అజ్మీర భారతి బాల్య, ఎంపీటీసీ కుమారి మహేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ నీలం కృష్ణ, ఉప సర్పంచ్ మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షులు రామన్న, రవి, వీరభద్రం, గ్రామ సీనియర్ నాయకులు కిషన్, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీను, ఉప సర్పంచ్ నందు , మోహన్ రావు, స్వామి, డిసి ఉప్పయ్య, గ్రామ పెద్దలు నారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప సర్పంచ్లు వార్డ్ నెంబర్లు ప్రజలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- ఏజేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిమినేటి జంగారెడ్డి.
- రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తున్న ఏజేఆర్ ఫౌండేషన్




**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన కర్రే స్వామి ఇంటి పై నుండి కిందపడి మృతి చెందగా గ్రామానికి చెందిన కెసిఆర్ ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి దయార్థ హృదయంతో వారి కుటుంబ సభ్యులకు 25,000/ వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఏ జె ఆర్ ఫౌండేషన్ అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్మీ వీర జవాన్

ఎర్రం నరసయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి
తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్



**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో జన్మించిన ఆర్మీ వీర జవాన్ ఎర్రం నరసయ్య 15వ వర్ధంతి ఆగస్టు 15న నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో చిట్టాపూర్ గ్రామంలో నిర్వహించబడుతుందని .. ఎర్రం నరసయ్య తల్లి తండ్రులు కళావతి నారాయణ లకు జన్మించిన వీర జవాన్ నర్సయ్య. విధి నిర్వహణలో 2008 ఆగస్టు 15వ తేదీ నాడు మరణించడం జరిగిందని అబ్బగోని అశోక్ గౌడ్ తెలిపారు. 2023 ఆగస్టు 15 తేదీకి 15 సంవత్సరాల వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో సోమవారం వీర జవాన్ నర్సయ్య ను జ్ఞాపకం చేసుకోవడం జరిగింది. అబ్బగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ జవాన్ ఎర్రం నరసయ్య చిన్న వయసులోనే ఆర్మీ కి వెళ్లి దేశానికి సేవ చేయాలని ఆలోచనతో ముందుకెళ్లాడని కానీ విధి నిర్వహణలో తాను మరణించడం జరిగిందని, దేశం కోసం మరణించడం గొప్ప త్యాగమని అతని జ్ఞాపకాలలో ఇప్పటికీ వీర సైనికుడిగా దేశ సేవలో మధ్యలో బ్రతికి ఉన్నాడని కొనియాడారు. గత ప్రభుత్వాలు చిట్టాపూర్ గ్రామంలో ఐదెకరాల భూమి మాకు ఇవ్వడం జరిగింది. దాంతోపాటు ఇంటి నిర్మాణం కొరకు స్థలాన్ని 300 గజాల ఫ్లాట్ ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదు. ఇకనైనా వీర జవాన్ యొక్క సేవలను గుర్తించి మాకు 300 గజాల ప్లాట్ ను ఇప్పించగలరని అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి డిఫెన్స్ రాజ్ నాథ్ సింగ్ , కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా , ఇండియన్ ఆర్మీలో ఎంతోమంది దేశ సేవ కోసం మరణించిన వాళ్ళని గుర్తించాలని తెలియపరచారు. ఇప్పటికైనా ఎర్రం నరసయ్య కుటుంబ సభ్యులను ఆదుకోవాలని అబ్బ గోని అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎర్రం నరసయ్య అన్నయ్య ఎర్రం శ్రీనివాస్ సతీమణి జ్యోతి వారి పిల్లలు ఎర్రం లహరిక, అవాంత్, నడపన్న కీ.శేఎర్రం నరేష్ సతీమణి లక్ష్మి పిల్లలు నయాన,సంజన ,సహన, కుటుంబ సభ్యులు మరియు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం బాల్కొండ నియోజకవర్గ అధ్యక్షులు దాసరి మూర్తి, కళ్లెం భూమన్న, చిన్నయ్య, నరేష్ బంధువు మిత్రులు.

## మాసశివరాత్రి సందర్భంగా పెద్దమ్మగుడిలో "రుద్రహెూమం".

**శుభ తెలంగాణ :**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు మాసశివరాత్రి సందర్భంగా "రుద్రహెూమం" సోమవారం ఆలయ ఆవరణలోని యాగశాలలో నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవ మూర్తులను దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి మండపారాధన, గణపతి పూజలు తదితర పూజలు జరిపి అనంతరం రుద్రహెూమం నిర్వహించి చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. ఇట్టి రుద్రహెూమం లో ఇద్దరు జంటలు పాల్గొన్నారు. అనంతరం రుద్రహెూమం లో పాల్గొన్న దంపతులకు అర్చకులు. ఆశీర్వచనంతో పాటు శేషవస్త్ర ప్రసాదము అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు మహిపతి రామలింగ్, సభ్యులు గంధం వెంగళరావు, సంకా వెంకట రామారావుగార్లు, అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాలాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు..

## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి..



**శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ కాలనీలో ఒక కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించే ట్రంక్ లైన్ నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో గ్రేటర్ హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారుతుందని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల క్రితం ఎల్బీనగర్ ప్రాంతం ఎట్లుంది ఇప్పుడు ఎలా మారిందో చూస్తూనే నగర అభివృద్ధి తెలుస్తుందన్నారు. అండర్ పాసులు, ఫ్లైఓవర్లు, వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి తదితర కార్యక్రమాలతో రానున్న కాలంలో పెరగనున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టడం జరుగుతుందన్నారు. మెట్రో విస్తరణతో అభివృద్ధి శరవేగంగా జరుగుతుంది. శివారు ప్రాంతాలకు రవాణా సౌకర్యం పెరుగుతుందన్నారు. నాలాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాము. తద్వారా వరద నీరు సాఫీగా వెళ్లడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఒక ప్రత్యేక విద్యతో గ్రేటర్ హైదరాబాద్ తో పాటు శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు వెళుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్త, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ, స్థానిక కార్పొరేటర్ పవన్ కుమార్, మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ మాజీ జడ్పి కో అప్షన్ సభ్యులు పసల శౌరయ్య పిత్రు వియోగం పరమర్శించిన...

- బిషప్ డా దుర్గం ప్రభాకర్..
- ఉమ్మడి నల్గొండ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు..



**శుభ తెలంగాణ :**నల్లగొండ జిల్లా
కేతేపల్లి మండల కేంద్రం లోని వారి ఇంటినందు,నల్గొండ ఉమ్మడి జిల్లా మాజీ జడ్పి కో -ఆప్షన్ సభ్యులు పసల శౌరయ్య తండ్రి పసల థామస్ (94) ఇటీవల కాలంలో అనారోగ్యం తో స్వర్గస్తులయ్యారు ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని దర్శించి పరామర్శించి వారి కుటుంబంనకు ఆదరణ కలుగునట్లు వారి కొరకు ప్రత్యేక ప్రార్థన చేశారు, ఈ సందర్బంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ వారి తండ్రి థామస్ మృతి కుటుంబానికి తీరని లోటని కీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో చార్లెట్ హెూం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు,రెవ. బొక్క ఏలీయా రాజు సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,పాస్టర్ బల్లెం జీవ ప్రకాష్ కేతెపల్లి మండల పాస్టర్స్ అధ్యక్షులు, పాస్టర్ గుగులోత్ బాలాజీ నాయక్ చివ్వేంల మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆత్మకూర్ (యస్ ) మండల సీనియర్ పాస్టర్ రెవ డా జలగం జేమ్స్, రెవ డా పంది మార్క్ ,పాస్టర్ జిల్లా సుదర్శన్ కేతేపల్లి మండల కోశాధికారి, పాస్టర్ వరికుప్పల మత్తయి,డికెన్ పాదర్ శ్యాగ యాకోబు ,పాస్టర్ తాడంకి కిరణ్ బాబు, పాస్టర్ బొప్పని అన్వేష్ తదితరులు పాల్గొన్నారు

## గున్ గల్ రిజర్వేను పరిశీలిచిన హెచ్ఎండబ్ల్యూఎస్ విజిలెన్స్ అధికారులు



**శుభ తెలంగాణ :**యాచారం మండల పరిధిలోని గున్ గల్ రిజర్వాలను హెచ్ఎం డబ్ల్యూ ఎస్ విజిలెన్స్ డి ఎస్.పి జ్ఞానేందర్ రెడ్డి, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్ తో కలిసి సోమవారం రిజర్వేర్ లోని మూడు పేజీలను తనిఖీ చేశారు. గతంలో యాచారం పోలీస్ స్టేషన్ లో 2011 సంవత్సరంలో ఎస్ హెచ్ ఓ గా జ్ఞానేందర్ రెడ్డి పనిచేసారు. ఖైరతాబాద్ లో ఉన్న హెచ్ఎం డబ్ల్యూ ఎస్ లో విజిలెన్స్ డి.ఎస్.పి గా విధులు నిర్వహిస్తున్న ఆయన విధుల్లో భాగంగా నలగొండ జిల్లా కోదండపూర్ లో ఉన్న రిజర్వాయర్ను పరిశీలించి అనంతరం గు న్ గల్ ల్లో ఉన్న రిజర్వేరును ఫేస్ ఒకటి రెండు మూడు లను ఆయన పరిశీలించారు. కోలరినెషన్ తదితర అంశాలను ఆయన సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు.

## అర్హులైన అక్షర యోధులను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించాలి

- వర్కింగ్ జర్నలిస్టులకు సొంత ఇంటి కల నిజమయ్యేనా
- అనర్హులతో పెడదారి పడుతున్న జర్నలిస్టుల ఇండ్ల పంపిణీ



**శుభ తెలంగాణ :**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉంటు జర్నలిజంలో కొన్ని ఏండ్ల తరబడి వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి వెంటనే డబుల్ బెడ్ రూములు మంజూరు చేయాలని తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తొర్రూరు ఆర్డీవో నరసింహారావు కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రెండు పడకల గదులను అందజేస్తున్న నేపథ్యంలో తొర్రూరు మున్సిపాలిటీలోనీ అన్నారం రోడ్ లో నిర్మిస్తున్న రెండు పడకల గదుల ఇండ్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో అందజేసే క్రమంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు బదులగా కొంతమంది
అర్హత లేనివారు అనర్హులైన జర్నలిస్టులు కానీ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం ఉన్నవారు 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు హయాంలో 13 మంది జర్నలిస్టులు జర్నలిస్టుల కోటాలో స్థలాలు ఇల్లు పొందిన వారు ఒక పత్రిక నుండి ఒకరి పేరు కంటే ఎక్కువమందికి కేటాయించడం స్థానికేతర్లకు బంధుమిత్రులకు ప్రాధాన్యత కల్పించడం ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు కేటాయించుకోవడం కనీసం 3సంవత్సరాల అనుభవం లేని వారికి కేటాయిస్తూ గోప్యంగా జాబితాను ఏర్పాటు చేయడం చాలా దురదృష్టకరమని అర్హులైన తోటి వర్కింగ్ జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినే విధంగా పక్షపాతం వహిస్తూ కొంతమంది జర్నలిజం పేరుతో ఆర్థికపరమైన లాభాలను ఆశిస్తూ అనుచరులకు లబ్ధి చేకూర్చుకోవాలనుకుంటున్నారని అధికారులు కూడా మభ్యపెడుతు పారదర్శకత వహించాల్సిన తహసిల్దార్ ఆర్డీవోలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితా పేర్లను చూపించకపోగా ఏలాంటి సమాచారం ఇవ్వకపోవడం వెనుక రహస్య%శీ% ఏంటంటూ వ్యక్తిగతంగా దరఖాస్తులను స్వీకరించకుండా రహస్య ఒప్పందాలతో కొంతమంది ఇచ్చిన పేర్లనే పట్టాలు జారీచేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్న వారు
ఇప్పటికైనా దూరదృష్టితో పారదర్శకతతో ఆహార భద్రత కార్డులు ఉన్న నిజమైన అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మౌఖిక విధానం ద్వారా అసలైన జర్నలిస్టులను గుర్తించి రెండు పడకల గదులను కేటాయించవలసిందిగా కోరుకుంటు త్వరలో మంత్రి ఎర్రబెల్లిని మరియు జిల్లా కలెక్టర్ ను కలుస్తామని ఇట్టి విషయాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని తోటి వర్కింగ్ జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల వర్కింగ్ జర్నలిస్టులు మహమ్మద్ అమీర్, వెల్తూరి పూర్ణ రామచందర్, పెండోట కిషన్ రావు,గూడెల్లి యాకయ్య, పాండుల బిక్షపతి మరియు కొమ్ము దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలు సామాజిక సేవ కార్యక్రమాలకు నాంది కావాలి -జెడ్పి సీఈఓ రమాదేవి.





**శుభ తెలంగాణ :** జన్మదిన వేడుకలు సామాజిక సేవ కార్యక్రమాలకు నాంది పలకాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ సీఈవో రమాదేవి అన్నారు. తొర్రూరు మండలం అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ధనలక్ష్మి అరుణ్ కుమార్ అనే ఉపాధ్యాయ దంపతుల కూతురు మూడవ జన్మదినం ఆగస్టు 15న ఉండగా ముందస్తుగా అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 430 మంది విద్యార్థులకు టై బెల్టులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ మురళీకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ సీఈఓ రమాదేవి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కువమంది విద్యార్థుల అభ్యసిస్తున్న పాఠశాల గా ఈ పాఠశాలకు పేరు ఉందని ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల శ్రేయస్సు కొరకు నిరంతరం శ్రమిస్తున్నారు కాబట్టే ఈరోజు ఇంతమంది పిల్లలు ఇక్కడ హాజరైనారని సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ధనలక్ష్మి అరుణ్ కుమార్ దంపతులు ఇంతటి దాతృత్వానికి పూనుకోవడం కేవలం ఇలాంటి ఆలోచన సామాజిక అవగాహన ఉన్నవారికి మాత్రమే కలుగుతుందని ఇలాంటివారు అరుదుగా దర్శనమిస్తుంటారని ఈ సందర్భంగా ముందస్తుగా ఈ దాతృత్వ దంపతులను అభినందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ధనలక్ష్మి అరుణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల త్యాగఫలమే మేము ఇరువురు దంపతులం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నామని కుటుంబ స్థితిని మార్చే ధైర్యం కేవలం విద్యా ద్వారానే సాధ్యమవుతుందని దానికనుగుణంగానే పేద విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఆలోచించే గొప్ప గుణాన్ని మా తల్లిదండ్రులు ప్రసాదించి పెట్టారని ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపీటీసీ వన్ దొనక ఉప్పలయ్య, ఎస్ఎంసి చైర్మన్ కర్రి సురేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్లు మంజూరు చేయాలి జాయింట్ సెక్రెటరీ అనపర్తి శ్యామ్

### అర్హులైన వారికి మాత్రమే డబుల్ బెడ్ రూములు మంజూరు చేయాలి నేషనల్ హ్యూమన్ రైట్స్



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అనపర్తి శ్యామ్ జిల్లా కలెక్టర్ శశాంక్ గారికి అర్హులైన వారికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది, ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిరుపేద జర్నలిస్టు ఎలక్ట్రాన్ మీడియా ప్రింట్ మీడియా ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ విస్తృతమైన సేవలు చేస్తున్న వారికి నిరుపేద వారికి గుర్తించి డబుల్ బెడ్ రూమ్ లో మంచి గురించి చేయాలని కోరారు, దీనికి కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి కచ్చితంగా నిరుపేద వారికి డబుల్ బెడ్ రూములు అంజూర్ అయ్యేలా చేస్తామని అన్నారు, జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ లో మంజూరు అయ్యేంతవరకు వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా జర్నలిస్టులకు తెలియజేయడం జరిగింది,

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తా.

**ఎలక్ట్రానిక్ మీడియా ఐజెయూ జిల్లా అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్.**

**2వసారి ఏకగ్రీవంగా ఎన్నికైన అశోక్ గౌడ్ ను సన్మానించిన తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు.**

**శుభ తెలంగాణ :**వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఎలక్ట్రానిక్ మీడియా ఐజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు నాగపూరి అశోక్ గౌడ్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నూతనంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన సందర్భంగా చిన్న పత్రికలు పెద్ద పత్రికలు అంటూ తారతమ్యం చూపించకుండా జర్నలిస్టులు అంటే అంతా ఒక్కటే అనేలా అందరినీ కలపకపోతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అశోక్ గౌడ్ కు వర్కింగ్ జర్నలిస్టులు సూచించారు. అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకితభావంతో పనిచేస్తూ నిరంతరం కలం కార్మికుల పక్షాన నిలబడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక.



**శుభ తెలంగాణ :**మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో స్థానిక శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక గ్రామం పెద్దల సమక్షంలో ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ అధ్యక్షుడిగా కట్టా రమాకాంత్,ప్రధాన కార్యదర్శి చావా విష్ణువర్ధన్ రావు,కోశాధికారి సాదం రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులుగా మన్నేపల్లి రామారావు, వనిగండ్ల కృష్ణమూర్తి,కట్టా చిన్న వెంకటేశ్వరరావు,పసుపులేటి గోపాలరావు,అడపాల నాగేశ్వరావు,చుండూరి ప్రభాకర్ రావు,కట్ట నాగేశ్వరావు,వనిగండ్ల మాధవరావు,చిన్నంశెట్టి శ్రీనివాసరావు,రంగిశెట్టి అర్జున్ రావు,వనిగండ్ల శ్రీనివాసరావు, కంభంపాటి సురేష్,కోలా లింగయ్య లను ఏకగ్రీవంగా గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. నూతన ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులకు గ్రామ సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ పంచాయతీ తరపున శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ఆజాది కా అమృత్ మహెూత్సవ్ లో భాగంగా ఇంటింటికి జాతీయ జెండా

- ఇంటికో మొక్క అందించిన కార్పొరేటర్ యువరాజ్ రాజ్ కుమార్
- కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేయర్ మేకల కావ్య డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్




**శుభ తెలంగాణ :**ఆజాద్ కా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని చర్చి మల్కారం నుండి కృష్ణవేణి స్కూల్ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఒకటవ డివిజన్ చర్చి మల్కారంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి జెండా, ఇంటింకో మొక్క ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ మేకల కావ్య డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మేకల కావ్య మాట్లాడుతు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇంటింటికి జెండాను,అలాగే ఇంటికో మొక్కను అందించామన్నారు. ఒకటో డివిజన్ కార్పొరేటర్ రాజు ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,సెంట్రల్ రిజర్వుడ్ పోలీస్ ఫోర్స్ (సి ఆర్ పి ఎఫ్ )వారు , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandrShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com